



Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 93 | బుధవారం 03 సెప్టెంబర్ 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## రాజ్యాంగాన్ని దెబ్బతీసే చర్యలు సహించం

- ఓటు అధికార్ యాత్ర ముగింపు సభలో 'ఇండియా' నేతలు
- ఈసారి హైడ్రోజన్ బాంబ్ : రాహుల్‌గాంధీ
- ర్యాలీని అడ్డుకోవడంతో రోడ్డుపైనే నేతల ప్రసంగాలు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02



చారిత్రాత్మక పోరాటాల గడ్డ బీహార్‌లో 'ఓటరు అధికార్ యాత్ర' ప్రతిపక్ష ఐక్యతకు శక్తిమంతమైన ప్రదర్శనగా ముగిసింది. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఎన్నికల సంఘానికి పాట్నాలో లక్షలాది మంది ప్రజలు గట్టి హెచ్చరిక చేశారు. బీహార్‌లో బిజెపి - జెడియు ప్రభుత్వ పునాది కదిలిపోయిందనే రాజకీయ సందేశాన్ని కూడా ఓటరు

- మిగతా 2లో..

## ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా... 7.8 శాతం వృద్ధి సాధించాం

- ఆర్థిక స్వార్థంతో ప్రపంచ దేశాలు సతమతం
- భారత్ మాత్రం 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించిందన్న ప్రధానిమోదీ
- భారత్‌పై ప్రపంచానికి నమ్మకం పెరిగిందన్న మోదీ
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ధీమా



అమరావతి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02

ప్రపంచంలోని అనేక దేశాలు 'ఆర్థిక స్వార్థం' కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'సెమికాన్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రపంచం అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత్

- మిగతా 2లో..



## ఆఫ్ఘనిస్థాన్‌లో మరో భూకంపం

- రిక్టర్ స్కేలుపై 5.2గా నమోదైన తాజా భూకంప తీవ్రత
- ఆదివారం నాటి భూకంపంలో 1400 దాటిన మృతుల సంఖ్య - 5,400కు పైగా ఇళ్లు ధ్వంసం, వేలమందికి గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు, అంతర్జాతీయ సాయం ప్రకటన
- నిధుల కొరతతో సహాయక కార్యక్రమాలకు ఆటంకాలు

ఆఫ్ఘనిస్థాన్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02

ఆఫ్ఘనిస్థాన్‌లో ఆదివారం సంభవించిన భారీ భూకంపం సృష్టించిన పెను విషాదం నుంచి ప్రజలు ఇంకా తేరుకోకముందే, ఆ దేశ తూర్పు ప్రాంతాన్ని మంగళవారం మరో భూకంపం వణికించింది. ఆదివారం నాటి భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య ఇప్పటికే 1400 దాటగా, తాజా ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. యూఎస్ జియోలాజికల్ సర్వే

- మిగతా 2లో..

## తూర్పు తీరానికి మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ

- ప్రతి ఓడరేవుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- ఇది రాష్ట్ర భవిష్యత్తును మార్చే మాస్టర్ ప్లాన్: సీఎం చంద్రబాబు
- జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానించేలా సమీకృత వ్యవస్థ
- పొరుగు రాష్ట్రాల కార్గో రవాణాను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి
- త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్, లాజిస్టిక్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- పోర్టుల వద్ద పారిశ్రామిక క్లస్టర్లు, టౌన్ షిప్‌ల నిర్మాణానికి ప్రణాళికలు



అమరావతి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02

ఆంధ్రప్రదేశ్‌ను తూర్పు తీరానికి ప్రధాన మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఓడరేవును జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మార్చేందుకు వీలుగా జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానిస్తూ ఒక సమగ్రమైన కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఈ కీలక ప్రణాళికతో ఏపీని

- మిగతా 2లో..



## టీడీపీకి ఆ ధైర్యం లేదు

- నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్
- ఓటర్ల స్వేచ్ఛను చంద్రబాబు హరించారంటూ ప్లకార్డులు ప్రదర్శించిన స్థానికులు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

అమరావతి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02

కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడుతూ, ప్రజల ఓటు

- మిగతా 2లో..



## బలపడనున్న అల్పపీడనం

- విపత్తుల నిర్వహణ సంస్థ

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడ నం కేంద్రీకృతమైందని, రాగల 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం బలపడనుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ తెలిపారు. బలపడిన అనంతరం పశ్చిమ వాయువ్య దిశగా ఒడిశా మీదుగా కదిలే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని, తీరం వెంబడి 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అన్నారు. అల్పపీడనం ప్రభావంతో బుధవారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,


- మిగతా 2లో..

## పక్కకు జరిగితే చాలు..

- కుర్చీలో కూర్చుని నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు

- అనుభవంతో చెబుతున్నానన్న రేవంత్ రెడ్డి
- హోటల్ దసపల్లాలో 'వైఎస్ఆర్ స్మారక పురస్కారం-2025' ప్రదానోత్సవ కార్యక్రమం
- వైఎస్ ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుర్చీ నుంచి కొంచెం పక్కకు జరిగితే చాలు, ఆ స్థానంలో కూర్చొని నడిపించడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. తాను అనుభవంతో ఇవి చెబుతున్నానని అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో నిర్వహించిన 'వైఎస్ఆర్ స్మారక పురస్కారం-2025' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి, కేవీపీ మధ్య ఉన్న అనుబంధం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పై

- మిగతా 2లో..



## దేవుడు రాజశేఖర్ రెడ్డిని గొప్పగా వాడుకున్నారు

- వైఎస్ఆర్ 16వ వర్ధంతిన నివాళులు అర్పించిన కుమార్తె షర్మిల
- ప్రజల గుండెల్లో నాన్న ఇప్పటికీ బతికే ఉన్నారని భావోద్వేగ వ్యాఖ్యలు
- దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ ఫొటో పెట్టి పూజలు చేస్తున్నారని వెల్లడి

కడప - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఘన

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

# 7.8 శాతం వృద్ధి సాధించాం

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థికంగా బలంగా నిలబడిందని అన్నారు. భారత్ ఇప్పుడు కేవలం బ్యాకెండ్ కార్యకలాపాలకు పరిమితం కాకుండా, సెమీకండక్టర్ల రూపకల్పన, తయారీ, ప్యాకేజింగ్ వరకు పూర్తిస్థాయి సామర్థ్యం గల దేశంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వివరించారు. “భారత్‌పై ప్రపంచానికి నమ్మకం ఉంది. అందుకే సెమీకండక్టర్ల భవిష్యత్తును ఇక్కడ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి” అని మోదీ అన్నారు.

అమెరికా వంటి దేశాలు అనుసరిస్తున్న టారిఫ్ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సులో కూడా సభ్య దేశాలు ఏకపక్ష ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఈ సదస్సులో మోదీతో పాటు చైనా, రష్యా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు.

సెమీకండక్టర్ల రంగంలో వేగానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ప్రభుత్వం ‘ఫైల్ నుంచి ఫ్యాక్టరీకి’ పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తోందని మోదీ తెలిపారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులన్నీ ఒకే చోట లభించేలా ‘నేషనల్ సింగిల్ విండో సిస్టమ్’ను అమలు చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడిదారులకు కాగితాల భారం తగ్గిందని వివరించారు. ఈ వృద్ధి పథంలోనే భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆఫ్ఘనిస్థాన్‌లో

# మరో భూకంపం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం, మంగళవారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.2గా నమోదైంది. ఆదివారం ఏ ప్రాంతాల్లోనైతే భూమి కంపించిందో, మళ్లీ అవే ప్రాంతాల్లో తాజా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. “భూకంపం తర్వాత ప్రకంపనలు నిరంతరం వస్తూనే ఉన్నాయి, అయితే వీటివల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు” అని కునార్ ప్రావిన్స్ విపత్తు నిర్వహణ విభాగం ప్రతినిధి ఎహసానుల్లా ఎహసాన్ మీడియాకు తెలిపారు. ఆదివారం రాత్రి పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పర్వత ప్రాంతాల్లో 6.0 తీవ్రతతో సంభవించిన భూకంపం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఒక్క కునార్ ప్రావిన్స్‌లోనే వెయ్యి మందికి పైగా మరణించగా, 3,124 మంది గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మంగళవారం ప్రకటించారు. పొరుగున ఉన్న నంగర్‌హార్ ప్రావిన్స్‌లో కూడా పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ భూకంపం కారణంగా 5,400కు పైగా ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక బృందాలు రాత్రింబవళ్లు గాలిస్తున్నాయి. మారుమూల పర్వత ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. గ్రామస్థులు సైతం చేతులతోనే శిథిలాలను తొలగిస్తూ బాధితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విపత్తు వల్ల లక్షల మంది ప్రభావితులై ఉంటారని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల సమన్వయకర్త ఇంద్రికా రత్నవత్తే ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు, భూకంప బాధితులను ఆదుకోవడానికి పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. యూరోపియన్ యూనియన్ 130 టన్నుల అత్యవసర సామాగ్రిని పంపడంతో పాటు ఒక మిలియన్ యూరోల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. అయితే, 2021లో తాలిబన్లు అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత అంతర్జాతీయ నిధులు గణనీయంగా తగ్గిపోవడం సహాయక చర్యలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నిధుల కొరత కారణంగా మారుమూల గ్రామాలకు సాయం అందించడం కష్టంగా మారిందని రెడ్‌క్రాస్ సైతం పేర్కొంది.

# పక్కకు జరిగితే చాలు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేశారు. కొందరు మేం అన్నీ చూసుకుంటామని చెబుతుంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్సార్, ఒకే కేవీపీ ఉంటారని రేవంత్ రెడ్డి అన్నారు. మిత్రుడు వైఎస్ కోసం కేవీపీ సర్వం ధారపోశారని అన్నారు.

కేవీపీ ఎప్పుడూ వైఎస్ వెంటే ఉన్నారని అన్నారు. కానీ ఈనాడు చాలామంది కేవీపీ కావాలని అనుకుంటారని, కానీ అలా ఎవరూ కాలేరని అన్నారు. ఒక కేవీపీ కావాలంటే సర్వం త్యాగం చేయగలగాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈరోజుల్లో అలాంటి గుణం ఉన్నవారు ఎవరూ లేరని అన్నారు. మొదటి వారం మనం ఎవరినైనా లోపలకు రానిస్తే, రెండో వారంలో కాస్త పక్కకు జరిగితే ఆ కుర్చీలో కూర్చుని నడుపుతానని చెప్పేవారు ఉన్నారని వ్యాఖ్యానించారు.

రేవంత్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. వైఎస్ఆర్ కలలు కన్న ప్రాజెక్టును పూర్తిచేసి తీరుతామని పునరుద్ఘాటించారు. “తుమ్మిడిహట్టి వద్ద మళ్లీ ప్రాజెక్టును నిర్మించి, రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకువస్తాము. ఇది రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించే ప్రభుత్వంగా నేను ఇస్తున్న మాట” అని రేవంత్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హుడా, తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హాజరయ్యారు. దివంగత నేత వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# టీడీపీకి ఆ ధైర్యం లేదు

(మొదటిపేజీ తరువాయి)

హక్కును కూడా కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడ్డారంటూ పలువురు గ్రామస్థులు ఆయన వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఓటర్లపై కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. “ఓటర్ల స్వేచ్ఛను హరించిన చంద్రబాబు” అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలిపారు. గ్రామస్థులు చెప్పిన విషయాలపై జగన్ స్పందిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే ధైర్యం తెలుగుదేశం పార్టీకి లేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు చేశారు” అని జగన్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ‘సూపర్ సిక్స్’ హామీలతో ప్రజలను మోసం చేశారని కూడా ఆయన విమర్శించారు.

## రాజ్యాంగాన్ని

# దెబ్బతీసే చర్యలు సహించం

(మొదటిపేజీ తరువాయి)

అధికార్ యాత్ర ప్రకటించింది. చంపారన్ సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఆందోళన, అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటానికి వేదికైన పాట్నాలోని గాంధీ మైదాన్‌లో యాత్ర ముగింపు సభ నిర్వహించారు. అన్ని జిల్లాల నుంచి ఆదివారమే తరలివచ్చిన వేలాది మంది గాంధీ మైదాన్‌లో బస చేశారు. సోమవారం ఉదయం వివిధ కేంద్రాల నుండి వేలాదిమంది ఊరేగింపులతో గాంధీ మైదాన్‌కు తరలివచ్చారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ నేతృత్వంలో జమాల్ రోడ్డులోని సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యాలయం నుంచి జరిగిన ప్రదర్శనలో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. కాంగ్రెస్, ఆర్‌జెడి, సిపిఐ, సిపిఐ ఎంఎల్, వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీల కార్యకర్తలు కూడా ప్రదర్శనలకు రావడంతో గాంధీ మైదాన్ జనసముద్రంగా మారింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ తదితర నేతలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ‘ఓటు చోర్ హడ్డీ చోడ్!’ (ఓటు దొంగలు.. సింహాసనాన్ని ఖాళీ చేయండి..!) అనే నినాదాలు హోరెత్తాయి. మహాత్మా గాంధీకి నివాళు లర్పించిన తరువాత నాయకులు అంబేద్కర్ పార్కు వరకు ప్రదర్శన నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా జనసంద్రం కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి వ్యతిరేకంగా నినాదాలతో పాట్నా పురవీధులన్నీ దద్దరి ల్లాయి. నగరంలోకి ఎక్కువమంది ప్రవేశించకుండా నిరోధించడానికి పోలీసులు రోడ్లను మూసివేశారు. అం బేద్కర్ పార్క్‌కు ‘ఓటు అధికార్ యాత్ర’కు పోలీసులు ప్రవేశం నిరాకరించిన తరువాత, దక్బంగ్లా జంక్షన్ వద్ద తాత్కాలిక వేదికను నిర్మించి, అక్కడ ముగింపు సభను నిర్వహించారు.

**ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం**

కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఓటుహక్కును ఉల్లంఘించడానికి అనుమతించబోమని ప్రతిపక్ష నాయకులు ఏకగ్రీవంగా ప్రకటించారు. రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నిరసిస్తూ పోరాటాన్ని తీవ్రతరం చేయాలని కూడా నాయకులు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తోందని, అందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు.

ఆగస్టు 17న ససారాం నుండి ప్రారంభమైన ‘ఓటు అధికార్ యాత్ర’ 25 జిల్లాల్లో 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 16 రోజుల పాటు 1,300 కిలోమీటర్లు సాగింది. పాట్నాలో సోమవారం జరిగిన యాత్ర ముగింపు సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, బీహార్ ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఐఎంఎల్ లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, టిఎంసి ఎంపి, క్రికెటర్ యూసుఫ్ పఠాన్, శివసేన నేత సంజయ్ రౌత్, ఎన్‌సిపి నేత సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాని ముఖం చూపించలేరు : రాహుల్‌గాంధీ**

రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలో ఓట్ల చోరీకి సంబంధించి ఇప్పటికే అణుబాంబు పేల్చామని, త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని అన్నారు. దీంతో ప్రధాని మోడీ దేశానికి ముఖం చూపించలేరని, ఆయన గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఆ బాంబును ఎదుర్కొనేందుకు బిజెపి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ‘రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. అందుకు మేం అనుమతించబోం. బిజెపిని అడ్డుకునేందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్లచోరీ జరిగిందని ఆధారాలతో సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంపై త్వరలోనే హైడ్రోజన్ బాంబు ‘పేలుస్తాం’ అని స్పష్టం చేశారు. బిజెపి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా.. ప్రవర్తించిందని, ఎవరు ఏ తప్పు చేసినా ఎప్పుడో ఒక సమయంలో దొరికిపోతారని, ఇప్పుడు ఆ సమయం బిజెపికి వచ్చిందని అన్నారు. ఓట్ల చోరీలో వాస్తవాలను ప్రజలు తెలుసుకోబోతున్నారని తెలిపారు.

**బీహార్‌లో ఓట్ల చోరీతో గెలవాలని ప్రయత్నిస్తున్నారు : ఖర్గే**

కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఓట్ల చోరీతో గెలవడానికి యత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్‌డిఎ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ‘ఓటరు హక్కు యాత్ర’ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ఈ యాత్రను ఆపడానికి బిజెపి తన శాయశక్తులా ప్రయత్నించిందని అన్నారు.

**బిజెపి ఓట్ల చోరీ రాజ్యాంగంపై దాడి : ఎంఎ బేబీ**

సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ఓట్లను దొంగిలిస్తోందని, ఈ వాస్తవం తెరపైకి వచ్చిందని అన్నారు. ఈ వ్యక్తులు ప్రజాస్వామ్యానికి శత్రువులని అన్నారు. ఓట్లను దొంగిలించడం ద్వారా కేంద్రం రాజ్యాంగంపై దాడి చేస్తోందని విమర్శించారు. మన ఓటు హక్కు కోసం, దానిని కాపాడుకోవడానికి మనమందరం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి ఎ రాజా మాట్లాడుతూ.. రాజ్యాంగం నుంచి పొందిన ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు. దేశ ప్రజలతో కలిసి, ఓటు దొంగలను అధికారం నుండి తొలగిస్తామన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య మాట్లాడుతూ.. నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థ వెన్నెముకను ఎలా విచ్ఛిన్నం చేసిందో ఇప్పుడు దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. అదేవిధంగా ఓట్ల దొంగతనంతో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయడానికి ప్రయత్నం జరుగుతోందని అన్నారు. అందుకే బీహార్‌లో ‘ఓటరు హక్కుల యాత్ర’ను ప్రారంభించామని, దీనిలో ‘ఓటరు చోర్ – గడ్డి చోడ్’ అనే నినాదాన్ని ఇచ్చామని అన్నారు.

**బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఓట్ల చోరీ : హేమంత్ సోరెన్**

జెఎంఎం అధ్యక్షులు, ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మాట్లాడుతూ.. ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ ఇడి, సిబిఐ, ఐటి సహాయంతో ఓట్లను దొంగిలిస్తోందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి జరుగుతున్న ఓట్ల చోరీ ఇప్పుడు పట్టుబడిందని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ‘ఓటు దొంగలకు’ వ్యతిరేకంగా తమ స్వరాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.

**మోసగాళ్లకు బీహార్ ప్రజలు గుణపాఠం చెబుతారు : తేజస్వి యాదవ్**

ఆర్‌జెడి నేత, బీహార్ ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్‌తో కలిసి బిజెపి నేతలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నాశనం చేయాల నుకుంటున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ గుజరాత్‌లో మాదిరిగా బీహార్‌ను మోసం చేయాలనుకుంటున్నారని, కానీ ఇది సాధ్యం కాదని పేర్కొన్నారు. బీహార్ ప్రజలు ఇలాంటి మోసగాళ్లకు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## తూర్పు తీరానికి మారిటైమ్

# లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ

(మొదటిపేజీ తరువాయి)

దేశంలోనే అగ్రగామి లాజిస్టిక్స్ హబ్ గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు.

మంగళవారం నాడు విశాఖపట్నంలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్’కు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు ఉన్న సహజ అనుకూలతలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. “మన రాష్ట్రానికి కేవలం మన అవసరాల కోసమే కాకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక వంటి భూపరివేష్టిత రాష్ట్రాల కార్గో రవాణాకు కూడా కీలక కేంద్రంగా మారే అపారమైన అవకాశం ఉంది. వారి సరుకును ఏపీ పోర్టుల ద్వారానే ప్రపంచానికి చేరవేసేలా ఒక పటిష్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నాం” అని వివరించారు.

**సమీకృత రవాణా వ్యవస్థే కీలకం**

రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేందుకు సమీకృత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. “ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మించబోయే ఓడరేవులను కలుపుతూ జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎయిర్ కార్గో సదుపాయాలు, అంతర్గత జలమార్గాలను అనుసంధానిస్తాం. దీనికోసం ప్రతి పోర్టుకు ఒక ప్రత్యేక కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ ఉంటుంది. గోదావరి, కృష్ణా నదుల ద్వారా సుమారు 1,500 కిలోమీటర్ల మేర అంతర్గత జల రవాణాకు అవకాశాలున్నాయి. వీటితో పాటు, ఒకప్పుడు వాణిజ్యానికి జీవనాడిగా ఉన్న బకింగ్ హామ్ కెనాల్ ను పునరుద్ధరించి కాకినాడ-చెన్నై మధ్య జల రవాణాను తిరిగి ప్రారంభిస్తాం. ఈ చర్యలతో రవాణా వ్యయం గణనీయంగా తగ్గుతుంది” అని చంద్రబాబు అన్నారు.

ఈ సదస్సుకు ముందు ముఖ్యమంత్రి, దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన, టెర్మినల్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్ వంటి అంశాలపై వారితో విస్తృతంగా చర్చించారు. భారీ నౌకలు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పు తీరంలో ఏపీలో మాత్రమే ఉన్నాయని, ఇది మనకు సానుకూల అంశం అని పేర్కొన్నారు.

**పోర్టు ఆధారిత అభివృద్ధికి శ్రీకారం**

కేవలం రవాణాతోనే ఆగిపోకుండా, పోర్టుల చుట్టూ ఒక పారిశ్రామిక, ఆర్థిక పర్యావరణ వ్యవస్థను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. “రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ, మూలపేట వంటి పోర్టుల వద్ద పరిశ్రమల ఏర్పాటు, ఆధునిక టౌన్ షిప్ ల నిర్మాణం కోసం దాదాపు 10 వేల ఎకరాల భూమిని సిద్ధం చేస్తున్నాం. ఈ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు త్వరలోనే లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలను కూడా ఏర్పాటు చేస్తాం,” అని ప్రకటించారు. లాజిస్టిక్స్ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా ‘ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్’ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటాను 3 శాతానికి పెంచే అవకాశం ఉందని, దుగరాజపట్నం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, షిప్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని అన్నారు.

ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు 15-20 మంది పారిశ్రామికవేత్తలతో ఒక సలహా బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం, మారిటైమ్ రంగంలో ఆవిష్కరణలు చేస్తున్న ఆరు స్టార్టప్ కంపెనీల స్టాళ్లను పరిశీలించి, ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డీబీవీ స్వామి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేవుడు రాజశేఖర్ రెడ్డిని

# గొప్పగా వాడుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

నివాళులు అర్పించారు. తన తండ్రి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఇప్పటికీ ఎందరో తమ ఇళ్లలో దేవుడిగా పూజిస్తున్నారని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. “వైఎస్ఆర్ గారిది అద్భుతమైన జీవితం. దేవుడు రాజశేఖర్ రెడ్డిని గొప్పగా వాడుకున్నారు. ఆయన మరణించి 16 ఏళ్లు అయినా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఇప్పటికీ దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ గారి ఫోటో పెట్టి పూజిస్తున్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి గొప్ప పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టినవి. ఈ పథకాలతో లబ్ధి పొందని తెలుగు గడపే లేదు.
వైఎస్ఆర్‌ని గుండెల్లో పెట్టుకొని పూజించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. వైఎస్ఆర్ గారు చనిపోయాక ఆ బాధను జీర్ణించుకోలేక గుండె పగిలి 700 మంది చనిపోయారు. ఈ సందర్భంగా వారికి కూడా మనసారా నివాళులు అర్పిస్తున్నాం” అని షర్మిల పేర్కొన్నారు.

## బలపడనున్న

# అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

## సంపాదకీయం

# అమెరికా ఆవల ప్రపంచం



గత ఏడాది కజాన్‌లో జరిగిన సమావేశంతో పోలిస్తే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య తియాంజిన్‌లో జరిగిన తాజా మీటింగ్ స్నేహపూరిత వాతావరణంలో జరిగింది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశం సందర్భంగా జరిగిన ఈ సమావేశాన్ని చరిత్రాత్మకమని చెప్పలేక పోయినప్పటికీ, దీనికి వేరే ప్రాముఖ్యత ఉంది. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు, సుంకాల యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఇద్దరు నాయకులు సమావేశ మయ్యారు. సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి జాగ్రత్తగా చేసిన ప్రయత్నంగా ఈ సమావేశాన్ని చాలామంది చూస్తున్నారు. ఉమ్మడి ప్రకటనలో, భారత్, చైనాలు అభివృద్ధిలో భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని పేర్కొన్నారు. విభేదాలు వివాదాలుగా మారకూడదని కూడా కోరుకున్నారు. 2020లో గల్వాన్ ఘర్షణల నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో ఇప్పుడు నమ్మకం కలిగించే ప్రయత్నం జరిగింది. ఇద్దరు నాయకులు వాణిజ్యం, సరిహద్దు గురించి మాత్రమే కాకుండా బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం విస్తృత దృక్పథంపై కూడా దృష్టిపెట్టారు. ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా భారతదేశం పరిమిత ఆప్షన్ల మధ్య పరిష్కారం కోసం తహతహలాడుతోంది. రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొంటున్నందుకు శిక్షగా భారత్‌పై అదనపు సుంకాలను అమెరికా సమర్థించుకుంటోంది. నిజానికి, ఈ చర్యలు భారతదేశాన్ని అమెరికా ఉనికి లేని యురేషియా వేదికల వైపుకు తీసుకెళ్తున్నాయి.

ఆర్థిక రంగంలో చూసుకుంటే లోటును తగ్గించడం, వాణిజ్యాన్ని పెంచడంపై చర్చలు మరింత ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటిపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదుగానీ చైనాతో వ్యాపారం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే రాజకీయ సందేశం కచ్చితంగా ఉంది. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, మూడో దేశ అభిప్రాయం అన్న భావనను తిరస్కరిస్తూ చైనాతో సంబంధాలను అమెరికా ఒత్తిడికి లోబడి నిర్ణయించబోమన్న సందేశాన్ని యూఎస్‌కు భారత్ ఇచ్చింది. తియాంజిన్‌లో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలిసి కనిపించినప్పుడు, ఈ ఫోటో కేవలం ఎస్‌సీఓ హాల్‌కు మాత్రమే పరిమితమయిందిగా భావించలేం. ఇది భారతదేశానికి చాలా ముఖ్యమైన సమయం. కొన్ని రోజుల కిందటే, ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించారు. మరో వైపు యూఎస్ ఫెడరల్ అప్పీల్ కోర్టు ఈ సుంకాలు చెల్లవని, చట్టవిరుద్ధమని తెలిపింది. అయినప్పటికీ కేసు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవి అమలులో ఉంటాయి. ఈ సందర్భంలో, అమెరికా ఆంక్షలు, ఒత్తిడికి లక్ష్యంగా మారిన జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి ఒకే వేదికపై మోదీ కనిపించడానికి ప్రాముఖ్యత ఉంది. ట్రంప్ సుంకాలు చాలా అసహజమైనవని, మోదీ-జిన్‌పింగ్-పుతిన్ తియాంజిన్‌లో ఒకే వేదికపైకి రావడం అమెరికాకు సమాధానం అని, ముగ్గురూ కలిసి అమెరికా విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడిని బలంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళ్లారు. ఇది ఒక ప్రాంతీయ సమావేశంలో పాల్గొనే కార్యక్రమం మాత్రమే కాదు. జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. అదే సమయంలో, భారత్‌కు అమెరికా ఆవల భాగస్వాములు, ఇతర మార్గాలు ఉన్నాయని చూపించడానికి ఒక వేదికను ఎస్‌సీఓ సమావేశం అందించింది. ఎస్‌సీఓను నియంతృత్వ దేశాల గ్రూప్‌గా అమెరికా చూస్తుంటుంది. కానీ భారత్, ఇతర సభ్య దేశాలు దీనితో ఏకీభవించవు. భారత్‌కు, దాని ప్రాముఖ్యత మరోలా ఉంది. భారత్ వైపు నుంచి చూస్తే రష్యా, చైనా, మధ్యాసియా దేశాలు, అలాగే ఇరాన్ కూడా ఒకే టేబుల్ వద్ద కూర్చునే వేదిక. చైనాను భారత్ ప్రత్యర్థిలా కాకుండా భాగస్వామిగా చూడాలనే సందేశాన్ని పంపడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని చైనా ఉపయోగించుకుంది. స్థిరత్వం గురించి తరచుగా జరిగే చర్చలు మరింత విశ్వసనీయ సంబంధంగా మారగలవా అన్న విషయంలో భారత్‌కు ఈ సమావేశం ఒక పరీక్ష లాంటిది.

భారత్‌లోని ప్రజలు వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు. సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. చైనాతో భారతదేశానికి 99 బిలియన్ ( సుమారు 8 లక్షల 72 వేల 470 కోట్లు) డాలర్ల వాణిజ్య లోటు రాజకీయంగా తలనొప్పిలా మిగిలిపోయింది. అయినప్పటికీ ఎంత కష్టమైనా సరే... చర్చలు అవసరమని భావిస్తున్నారు. ఆరు దేశాల చిన్న గ్రూప్‌గా ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ఇప్పుడు పది సభ్య దేశాలు, ఇద్దరు పరిశీలకులు, 14 చర్చా భాగస్వాములతో కూడిన సమూహంగా ఎదిగింది. ప్రస్తుతం ఇది ప్రాంతీయ సంస్థకు సంబంధించి అతిపెద్ద భౌగోళిక ప్రాంతానికి, ప్రపంచంలో ఎక్కువమంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తోంది. వివిధ దేశాలు ఎలా కలిసి పనిచేయవచ్చో ఎస్‌సీఓ ప్రపంచానికి చూపిస్తోందని ఆయన అంటున్నారు. ఇది ఇంకా పూర్తి కానప్పటికీ, దేశాలు కలిసి వస్తే పరస్పర సహకార పరిస్థితిని బలోపేతం చేయవచ్చనడానికి ఇది రుజువని ఆయన అన్నారు. ఈ సమీకరణంలో రష్యా పాత్ర తక్కువేం కాదు. రష్యా నుంచి భారత్ చౌకైన ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశంగా మారింది. ఇలా చేయడం ద్వారా, భారత్ తన పౌరులను ద్రవ్యోల్బణం నుంచి కాపాడింది. ఈ సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. భారత్‌కు సంబంధించి రష్యా కేవలం చమురు, ఆయుధాల సరఫరాదారు మాత్రమే కాదు.

ఇది స్వయంప్రతిపత్తికి చిహ్నం. నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు తలవంచకుండా తన సంబంధాలలో సమతుల్యతను కాపాడుకో గలదనడానికి కూడా ఇది రుజువు. నరేంద్ర మోదీ, వ్లాదిమిర్ పుతిన్, జిన్‌పింగ్ కలవడం కచ్చితంగా ఒక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. అయినప్పటికీ రక్షణ, సాంకేతికత, పెట్టుబడి రంగాలలో అమెరికాపై భారత్ ఆధారపడటం కొనసాగుతుంది. మోదీ గతంలో కంటే ఎక్కువగా సమతుల్యతను పాటిస్తున్నారు. ఏదైనా నిర్ణీత ఫార్మాట్‌కు పరిమితం కావడానికి నిరాకరిస్తున్నారు. "అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, నరేంద్ర మోదీ, జిన్‌పింగ్ మధ్య అనధికారిక సమావేశ వ్యవస్థను తిరిగి ప్రారంభించాలి. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మకంగా మారగలవు" అని ప్రొఫెసర్ అహ్మద్ అన్నారు. మిత్రదేశాలను మరింత సంతృప్తిపరిచేందుకు ఆయన అమెరికా ప్రభావాన్ని పణంగా పెడుతున్నారు..

ప్రత్యామ్నాయాలు ఉన్నాయని నిరూపించినందుకు మోదీకి క్రెడిట్ ఇవ్వాలా? భారతదేశం అమెరికాను వదిలిపెట్టడం లేదు. ఇప్పటికిప్పుడైతే అది జరగదు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం చాలా విస్తృతమైనది, లోతైనది. తమ ముందున్న సవాలు ఒకవైపు ఉండడం కాదు, తన అభీష్టానికి అనుగుణంగా వ్యవహరించడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోవడమని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తెలుసు. స్నేహితుల నుంచి దూరం కావడం ద్వారా అమెరికా పతనాన్ని వేగవంతం చేసిన అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్‌ను చరిత్ర గుర్తుంచుకుంటే, ఏ ఒక్కశక్తికి తలవంచుండా భారత్ స్వతంత్రంగా వ్యవహరించే స్వేచ్ఛను కాపాడిన నాయకుడిగా మోదీని గుర్తుంచుకుంటుంది.

# పవన్ జాతీయ ఆలోచనలు..

## సోషల్ మీడియాలో సెటైర్లు



**కాకినాడ - సూర్య వాస్తవం**

జనసేన పార్టీ జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించి పవన్ కల్యాణ్ మరో బీఆర్ఎస్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లే ఉంది. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చి తర్వాత అత్యాశతో జాతీయ పార్టీగా మార్చారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా పేరు మార్చి 2023 ఎన్నికల్లో చేతులు కాల్చుకున్నారు. జనం ఓడించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కూడా ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీని విస్తరణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ కూడా తాను జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అసలు కొన్ని జిల్లాల్లో పార్టీకే దిక్కులేని పరిస్థితుల్లో జాతీయ పార్టీగా ఎలా మారుతుందని ప్రశ్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనంలోకి పెద్దగా వెళ్లలేరు. ఆయనకు అభిమానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆయన మిగిలిన రాజకీయ పార్టీల అగ్రనేతల తరహాల్లో రోడ్ షోలు, ప్రజల్లోకి వెళ్లడం వంటివి చేయలేరు. ఆయనను తాకాలని ఫ్యాన్స్ తపించిపోతుంటారు. గతంలోనూ అనేక సమయంలో పవన్ కల్యాణ్ జనంలోకి వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగాయి. ఒక సమయంలో ఆయనను కూడా అభిమాని నెట్టివేయడంతో కారుపై నిల్చున్న పవన్ కల్యాణ్ పడిపోయారు. ఇలాంటి ఘటనల తర్వాత ఆయన ఇంటర్నల్ మీటింగ్ లు, బహిరంగ సభలకు మాత్రమే పరిమితమయ్యారు. దీంతో పాటు ఆయన ఎక్కువగా పర్యటనలు చేయడానికి కూడా సుముఖత చూపరు. అవసరమైన సమయంలో తప్పించి జనంలోకి రారన్న విమర్శలు పవన్ కల్యాణ్ పై ఉన్నాయి. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాత 2019 ఎన్నికల్లో తొలిసారి కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి పోటీ చేసి సింగిల్ స్థానం కూడా సాధించలేకపోయారు. అయితే 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడటంతో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలిచి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోలిస్తే ఆయన ప్రజలలోకి వెళ్లడం తక్కువ సార్లే అని చెప్పాలి. గెలిచిన ఏడాది తర్వాత విశాఖలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ గెలిచిన నియోజకవర్గాల్లోనే అయన పర్యటించలేదు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన కు బూత్ లెవెల్ కమిటీలు లేవు. ఈ పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పడంపై పలువురు సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులో తమను కోరుకుంటున్నారని, తనను అభిమానించే వారేనని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. తనకు సిద్ధాంతాలను ఉన్నాయని వాటి ప్రకారమే తాను జనసేన పార్టీని జాతీయ పార్టీగా మలుస్తానని ఆత్మవిశ్వాసంతో పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే అక్కడ పార్టీలను కాదని మీకు అండగా నిలిచే అవకాశం లేదన్నది కూడా వాస్తవం. అయితే ముందు పొరుగున ఉన్న తెలంగాణలో కనీసం పోటీ చేయలేని పరిస్థితుల్లో ఉండి, అభిమానులు, కులానికి సంబంధించిన వాళ్లు అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనే సొంతంగా ఎదగలేని, పోటీ చేసినా గెలవలేని పరిస్థితుల్లో ఉన్న పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పి చేతులు కాల్చుకోవడమేనని అంటున్నారు. ముందు ఆంధ్రప్రదేశ్ లో జనసేను బలోపేతం చేయాలని పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. అత్యాశకు, అనవసర రాద్ధాంతాలకు పోయి పార్టీని జాతీయ పార్టీగా మలచి అసలుకే ఎసరు తెచ్చుకోవద్దని హితవు కూడా పలుకుతున్నారు.

**దసరా తర్వాత త్రిశూల్ విధానం**

విశాఖ వేదికగా నిర్వహించిన సేనతో సేనాని సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ బలోపేతానికి దసరా తర్వాత త్రిశూల వ్యూహం అనుసరిస్తామని తేల్చి చెప్పారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్నో సమస్యలను బయటికి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. 10 ఏళ్లపాటు తనను తాను పరీక్షించుకుని పార్టీ పెట్టినట్లు తెలిపారు. పార్టీ పెట్టినప్పుడు తనతో ఉన్నవారు.. కొన్ని సమస్యలు రాగానే వెళ్లిపోయారని.. ఒక ఐడియాలజీ ఉన్నవారు మాత్రమే ఇప్పటికీ తన వెంట ఉన్నారని తెలిపారు. పార్టీని జాతీయ పార్టీగా మార్చేందుకు.. జనసేన నేతలకు మరింత స్థైర్యం, స్థిరత్వం ఉండాలని పేర్కొన్నారు. పార్టీకి తగిలిన దెబ్బలు.. మరింత రాటుదేల్చాయని.. ఎన్ని కష్టాలు వచ్చినా నిలబడ్డాం కాబట్టే ఇప్పుడు ప్రజలకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరమహిళల సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. పార్టీని ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో పెట్టామో ఇప్పటికే అలాగే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. జనసేన పార్టీని మరింత ఉన్నతస్థితికి తీసుకు వెళ్లేందుకు దసరా పండగ తర్వాత త్రిశూల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన కార్యకర్తల గుర్తింపు.. నాయకత్వం, భద్రత కోసం ఈ త్రిశూల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీలోని క్రియాశీల సభ్యుడినిపార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానమయ్యేలా కమిటీ వేస్తా మని చెప్పారు. రాజకీయాలంటే.. బిజినెస్, డబ్బు సంపాదిన కాదని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం, స్థిరత్వం రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అలా ఉన్నప్పుడే ప్రాంతీయ పార్టీగా ఉన్న జనసేన.. జాతీయ పార్టీగా ఎదుగుతుందని వెల్లడించారు. 2019లో తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయిన తర్వాత.. తాను రాజకీయాల్లో వెనక్కి వెళ్లిపోతానని అందరూ భావించారని పేర్కొన్నారు. ఆ ఒక్క ఓటమితో దశాబ్దకాలం సినిమాలపై దృష్టి సారించలేకపోయానని.. అయినా తట్టుకొని నిలబడ్డామని.. ఆ కారణంగానే ప్రస్తుతం రికార్డు స్థాయి విజయం సాధించి.. అధికారంలోకి రాగలిగామని పవన్ కళ్యాణ్ తెలిపారు. అధికారం చేతిలో ఉన్నప్పటికీ.. కాంట్రాక్టులు తీసుకోలేదన్నారు. జనసేన పార్టీ లక్ష్యం రాష్ట్రం, దేశం అభివృద్ధే అని తేల్చి చెప్పారు. జనసేన నేతలందరికీ ఐడియాలజీతో పాటు వ్యూహాలు కూడా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్టీ పెట్టినపుడు ఉన్న కొందరు వ్యక్తులు.. కొన్ని చిన్న చిన్న సమస్యలు వచ్చాయని పారిపోయారని.. తన ఐడియాలజీతో ఉన్నవారే ఇప్పటికీ తనతో నడుస్తున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. ఎలాంటి ఆలోచన, భావన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా అని ప్రశ్నించారు. నిస్వార్థంగా పని చేస్తున్నామని.. అందుకే మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. 2019-2024 మధ్య జనసేనను అనేక రకాలుగా బాధలు పెట్టారని.. అయినా ప్రధానమంత్రిని గానీ, హోంమంత్రిని గానీ సాయం అడగలేదని.. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీని మూసేసుకోవడమే బెటర్ అనుకున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు. జనసేన వీరమహిళలు పేరంటాలకు వెళ్లాలని అదే సమయంలో పోరాటాలు కూడా చేయాలని జనసేనాని పిలుపునిచ్చారు. ప్రజలు బాగుండాలని కోరుకుంటామని.. అందుకు ఎంతదూరమైనా వెళ్తామని చెప్పారు. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారని.. సినిమా హీరోల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని వెల్లడించారు. కమ్యూనిస్ట్, సోషలిస్ట్ అనే చైనా, రష్యా వంటి దేశాల రాజకీయాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. ఇస్లామిక్ పాటించే అరబ్ దేశాల్లో నివసించే మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కాలం మారుతున్న కొద్దీ.. మనుషులు, సిద్ధాంతాలకు మార్పులు తథ్యమని చెప్పారు.

# వైసీసీకి తలనొప్పిగా వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్





**గుంటూరు - సూర్య వాస్తవం**

జగన్మోహన్ రెడ్డికి సరికొత్త చిక్కు వచ్చి పడింది. అది ఉపరాష్ట్రపతి అభ్యర్థి విషయంలో. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్డీఏ, ఇండియా కూటమి అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి అనూహ్యంగా ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అడిగిందో లేదో.. ఆ తరువాత రోజునే మద్దతు ప్రకటించేశారు. ఇలా మద్దతు ప్రకటించిన తరువాత.. మరో అభ్యర్థి మద్దతు కోరే అవకాశం లేదు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి ఫోన్ చేసి మద్దతు కోరారు. అయితే తాము ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చామని జగన్మోహన్ రెడ్డి ముఖం మీదే చెప్పినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించుకుంది. అయితే ఇది ఎంత మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి సాహసించడం లేదు. ఏ ప్రాతిపదికన జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతిస్తారంటూ.. షర్మిల లాంటి నేతలు కూడా ప్రశ్నించడం ప్రారంభించారు. ఒక్క మాటలో చెప్పా లంటే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణ సంకటమే. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో స్తబ్దుగా ఉండిపోయారు రెడ్డి సామా జిక వర్గం నేతలు. 2014, 2019 ఎన్నికలతో పోల్చుకుంటే.. 2024 ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం మనసు మారింది. దానికి కారణం లేకపోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తే ఆ స్థాయిలో గుర్తింపు దక్కలేదు అన్నది రెడ్డి సామాజిక వర్గం బాధ. సరైన పదవులు ఇవ్వలేదు. ఆర్థికంగా చేయూతనివ్వలేదు. రెడ్డి సామాజిక వర్గంలో ఆ నలుగురు నేతల తప్ప మిగతా వారికి ప్రాధాన్యం లేకుండా పోయింది. వైసిపి రాజకీయాల కోసం తమను తక్కువ చేయడం పై రెడ్డి సామాజిక వర్గంలో ఒక రకమైన అసంతృప్తి వ్యక్తం అయింది. ఆ అసంతృప్తి ఎన్నికల్లో ప్రభావం చూపింది. మరోవైపు తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి అనుసరించిన వైఖరిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అప్పుడే ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. కనీసం అభినందనలు కూడా తెలపలేదు.

సాటి సామాజిక వర్గం నేత తెలంగాణకు సీఎం అయితే జగన్మోహన్ రెడ్డి సహించుకోలేక పోయారన్న అంశం తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గంలోకి వెళ్ళింది. అక్కడ తమ సామాజిక వర్గం అధికారాన్ని చేపడితే.. కనీసం మద్దతు ఇవ్వకపోగా.. కెసిఆర్ కు ఇవ్వడం ఏమిటనే ప్రశ్న వినిపించింది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలుస్తుందని సంకేతాలు రావడంతో.. హైదరాబాదులో సెటిల్ అయినా ఏపీ రెడ్డి సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. కానీ రేవంత్ గెలిచాక ఆయన విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రెడ్డి సామాజిక వర్గానికి ఎంత మాత్రం నచ్చలేదు. ఆ ప్రభావం 2024 ఎన్నికలపై పడింది. అంతకుముందు ఎన్నికలకు మాదిరిగా జగన్ కు అండగా నిలవలేదు రెడ్డి సామాజిక వర్గం. తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డినిఇండియా కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఈ ప్రతిపాదన చేసింది మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కానీ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగలేదు. ఇండియా కూటమిగాను ప్రకటించనూ లేదు. కేవలం ఇండిపెండెంట్ గానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అటువంటి వ్యక్తి నేరుగా ఫోన్ చేసి మద్దతు కోరితే.. చేయలేమని జగన్ తేల్చి చెప్పడం విశేషం. దీనిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెట్టినట్లు అయింది. చూడాలి ముమ్మందు పరిణామాలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో..

# పాఠశాల క్లస్టర్ వ్యవస్థను బలోపేతం చేయాలి

**- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు**




**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలంటే క్లస్టర్ పాఠశాల విధానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. నేడు వైయస్సార్ కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో నోబుల్ టీచర్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు ఎబీ .రామకృష్ణంరాజు మరియు సంఘ నాయకులతో కలసి పలు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగిందని ఈ సందర్భంగా క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులక" డిడివో అధికారాలు ఇవ్వడం, అదేవిధంగా వారికి క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలపై అకడమిక్ మరియు పరిపాలన బాధ్యతలు ఇచ్చినప్పుడే పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను మెగా డి యస్ సీ ద్వారా అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా భర్తీ చేస్తున్నందుకు, తద్వారా రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నందుకు నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పక్షాన మీకు హృదయపూర్వక కృతజ్ఞతా భివందనములు తెలియజేస్తూ, రాష్ట్రంలో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారమునకై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. వీటిలో ముఖ్యంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయడం, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు పరచడం, ఏకీకృత సర్వీస్ ద్వారా ఉపాధ్యాయ పదోన్నతులు అన్ని స్థాయిల్లో చేపట్టాలని , ఇటీవల బదిలీ అయిన అందరూ ఉపాధ్యాయులను రిలీవర్ తో సంబంధం లేకుండా రిలీవ్ చేయాలని, ఉపాధ్యాయుల సరెండర్ లీవు ఎన్కాష్మెంట్ బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చూడాలని, వేతన సవరణ గడువు ముగిసినందున వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక వచ్చే లోగా మధ్యంతర భృతిని ఇవ్వాలని, ఉద్యోగులకు బకాయిలు ఉన్న నాలుగు కరువు భత్యాలలో కనీసం రెండు అయిన వెంటనే విడుదల చేయాలని, ఎం టి ఎస్ ఉపాధ్యాయుల పదవి విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసి, ఆ పాఠశాలల్లో వార్డెన్లను నియమించాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదుగురు ఉపాధ్యాయులను కొనసాగించాలని, విద్యా సంవత్సరం మధ్యలో రిటైర్ అయిన వారి స్థానంలో విద్యా వాలంటీర్లను గాని అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను గాని నియమించాలని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రిటైర్డ్ అయిన వారి స్థానాలకు నెలవారి పదోన్నతులు కల్పించాలని, ప్లస్ టు బోధిస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు ప్లస్ టు కళాశాలలో ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నందున మధ్యాహ్నం భోజన పథకానికి ఆదరణ పెరిగిన దృష్ట్యా బియ్యం పరిమాణాన్ని పెంచాలని,

పరీక్షలను బుక్ లెట్ విధానంలో నిర్వహించే పద్ధతిని పునః సమీక్షించాలని, ఉపాధ్యాయ శిక్షణలను ఆన్లైన్లో కానీ లేక సెలవుల్లో కానీ నిర్వహించాలని, పదోన్నతుల అనంతరం మిగిలిన ఖాళీలకు వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, తదితర సమస్యలపై విద్యాశాఖ మంత్రికి వివరించడం జరిగిందని, దీనికి విద్యాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే విజయవాడలోని తన క్యాంపు కార్యాలయానికి నేరుగా వచ్చి కలవమని చెప్పడం జరిగిందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ టి ఏ కడప జిల్లా అధ్యక్షుడు ఏబీ. రామకృష్ణమరాజు, రాష్ట్ర నాయకులు అబ్దుల్ గఫూర్, నారాయణరెడ్డి ,ఆదిల్ భాష, జిల్లా నాయకులు బిసి సుబ్బరాయుడు, అప్జల్ భాష, తదితరులు పాల్గొనడం జరిగినది.

## సంతాన సాఫల్య కేంద్రాలకు అనుమతులు తప్పనిసరి

**- రిజిస్ట్రేషన్ లేకుంటే కఠిన చర్యలు**
**: డీఎంహెచ్ఓ డా. ఫైరోజ బేగం**



**పుట్టపర్తి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** తల్లి కావాలన్న కలలను సాకారం చేసుకొనే ఆశతో దంపతులు సంతాన సాఫల్య కేంద్రా లను ఆశ్రయించడం సహ జం. దీనిని కొంత మంది ఆదాయ వనరులుగా మలుచుకున్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా రాష్ట్రంలో కొంతమంది ఫెర్టిలిటి సెంటర్లను నడుపుతున్నట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయమై రాష్ట్ర స్థాయి అధికారుల సూచన మేరకు జిల్లా లోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్యాధికారి కుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినది. సత్య సాయి జిల్లా లో వాసుకి ఫెర్టిలిటి సెంటర్, హిందూపురం మాత్రమే రిజిస్ట్రేషన్ ఐనది. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా జిల్లా వైద్యాధికారి వాసుకి పెర్టిలిటి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, అందుతున్న సేవలను పరిశీలించి ప్రతి నెల ఐ వి ఎఫ్ సేవలు తీసుకున్న వారి వివరాలు రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులకు సమర్పించాలి అని తగిన సూచనలు చేశారు. సాధారణ సేవల కింద రిజిస్టర్ అయిన ఆసుపత్రులు ఐవిఎఫ్ సేవలు అందుబాటులో వున్నాయి అని గాని, ఉచిత కన్సల్టెన్సీల పేరుతో గాని బోర్డు లు పెట్టడం గాని, కన్సల్టెన్సీలకు వచ్చిన దంపతుల వివరాలు సేకరించి వారిని పెద్ద నగరాలకు రెఫర్ చేయడం గాని చేయరాదు అన్నారు. ఇలా చేస్తున్నట్టు తమ దృష్టికి వస్తే వారిపై క్రిమనల్ చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

**- వైద్యాధికారి డాక్టర్ గంగాధర్**




**గుంతకల్- సూర్య వాస్తవం,సెప్టెంబర్ 2:** గుంతకల్ పట్టణంలో నే ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణ పి పి యూనిట్ హాస్పిటల్ వైద్యాధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత లు పట్టణ ప్రజలకు తెలిపారు. మంగళవారం పట్టణంలోనేపి పి యూనిట్ హాస్పిటల్లో ఆశా డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ సెంటర్ల లో లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు వారికి తెలియ జేయాలన్నారు. తద్వారా వారు రక్తహీనత నుండి బయటపడతారని తెలిపారు. ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్, డయేరియా వంటి వ్యాధులను నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పాటించాలన్నారు.దోమల కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఎప్పటికప్పుడు శుద్ధి చేసిన తాగునీరు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు.జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనబడితే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు.ప్రతి కుటుంబం పోషకాహారం తీసుకోవడం, శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. పిల్లలకు అంగన్వాడీ సెంటర్లలో లభించే పోషకాహారం తప్పక అందించండని, ఇంటి చుట్టుపక్కల శుభ్రత పాటించాలని,సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణు గోపాల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్

**సిద్దవటం - సూర్యవాస్తవం సెప్టెంబర్ 2:** ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచిన మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అన్నారు. మండలంలోని భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని, వారి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు. వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 108,104, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహా నాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. అనంతరం జోహార్ వైఎస్ఆర్, వైఎస్ఆర్ అమర్ రహే అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, రాజంపేట నియోజకవర్గం రైతు విభాగం నాయకులు కేవి సుబ్బయ్య, బీసీ సెల్ మండల కన్వీనర్ యల్లయ్య యాదవ్, రైతు విభాగం మండల కన్వీనర్ ఏకుల రామిరెడ్డి, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, మాచనూరు సుబ్బారెడ్డి, ఆనంద్ రెడ్డి, పాల కొండారెడ్డి, ఎల్ఐసీ గంగిరెడ్డి, కొంగా లక్ష్మీరెడ్డి, ముసలి శ్రీనివాసులు రెడ్డి, ఓబుల్ రెడ్డి, నేకనాపురం యల్లారెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, రామామూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పౌరుషానికి ప్రతీక
# నందమూరి హరికృష్ణ:ఎమ్మెల్యే దగ్గుపాటి

**- సినీ, రాజకీయాల్లో ఒక సంచలనం పవన్ కళ్యాణ్**
**- ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు, హరికృష్ణ జయంతి వేడుకలు**
**- పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, వెంకటశివుడు యాదవ్, మంతెన సత్యనారాయణ, నాని, బీవీ**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** రాజకీయాల్లో, నిజ జీవితంలో పౌరుషంగా, విలువలతో బ్రతికిన నాయకుడు నందమూరి హరికృష్ణ అని.. సినిమాలు, రాజకీయాల్లో సంచలనానికి కేంద్ర బిందువు పవన్ కళ్యాణ్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని ఆర్. అండ్.బి అతిథి గృహంలో మాజీ మంత్రి, సినీ నటుడు నందమూరి హరికృష్ణ జయంతి, ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు పాల్గొన్నారు. ముందుగా హరికృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. జోహార్ హరికృష్ణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమారుడిగా మాత్రమే కాకుండా చైతన్య రథం సారథిగా,



ఎమ్మెల్యేగా, మంత్రిగా, సినీ నటుడిగా, నిర్మాతగా విభిన్న రంగాల్లో రాణించారన్నారు. హరికృష్ణ పేరు చెబితే పౌరుషం, కోపం గుర్తుకొస్తాయన్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు విలువలతోనూ, ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గని నైజంతో ఉన్నారన్నారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిరంజీవి తమ్ముడిగా సినిమాల్లోకి వచ్చినా.. నెంబర్ వన్ స్థానానికి ఎదిగారన్నారు. రాజకీయాల్లో కూడా రాష్ట్ర భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్యంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి, దాడి మల్లికార్జున, ముస్తాక్, ఈడిగ నాగభూషణం, నాగార్జున, నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ బియ్యం కార్డుల పంపిణీ



**గుడిపల్లి –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:**గుడిపల్లి మండల పరిధిలోని ఓయన్ కొత్తూరు గ్రామంలో మాజీ జడ్పిటిసి బేటప్ప నాయుడు స్మార్ట్ బియ్యం కార్డులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇటీవల ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు చౌక దుకాణాల్లో సరుకులు తీసుకునేందుకు స్మార్ట్ బియ్యం కార్డుల సౌకర్యాన్ని కల్పించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే దగ్గుబాటి సమీక్ష





**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతపురం జిల్లాలో ఈ నెల 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కేంద్రంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ కోవెలమూడి నాని, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు మరియు అధికారులతో కలిసి ఆర్అండ్బి గెస్ట్ హౌస్ నందు సమీక్ష నిర్వహించారు.

## మహిళా పోలీసులకు లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి**

**గుంతకల్– సూర్య వాస్తవం, అక్టోబర్ 2:** జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని అర్బన్ సచివాలయంలో ఉన్న అందరి మహిళ పోలీసులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు,డెమో డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్, మరియు పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత పాల్గొన్నారు. ముఖ్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహిళా పోలీసులకు డెకాయ్ ఆపరేషన్లలో పాల్గొని తద్వారా సమాజంలో లింగ వివక్షత రూపుమాపాలని అదేవిధంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రతి మహిళా పోలీసు, ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ తదితర శాఖలను సమన్వయం చేసుకొని డివిజన్లో ఎక్కడ గర్భస్థ లింగ నిర్ధారణ జరగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పిసిపిఎన్డిటి యాక్ట్ గురించి సవివరంగా జిల్లా శాఖ అధికారి స్వయంగా మహిళా పోలీసులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, వేణుగోపాల్, ఎంఓ అసిస్టెంట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రయోజనాలకు జిల్లా ప్రజలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ,వి**





**అనంతపురం–సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రజా ప్రయోజ నాలకు సంబంధించిన పనులకు అన్నివర్గాల ప్రజలుతగినంతగా సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో ఉన్న మినీ మీటింగ్ హాల్లో తాడిపత్రి ప్రాంతానికి చెందిన పలువురు రైతులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో జరుగుతున్న ప్రజాహిత అభివృద్ధి పనులకు సంబంధించి రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం తాడిపత్రి మండలం గన్నెవారిపల్లి గ్రామంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ నెం.159 పై ఉపరి వంతెన( ఫ్లై ఓవర్) బ్రిడ్జి నిర్మాణం పనులు జరగనున్న నేపథ్యంలో ప్రైవేటుభూములు కొనుగోలు అవసరం ఉన్నందున భూ సేకరణకు సంబంధించి ఆభూమి యజ మానులు అయిన రైతులు పరిహారం చెల్లింపు విషయంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ప్రస్తుతం 3.79 ఎకరముల పట్టా భూమి భూసేకరణ చేయు నిమిత్తం ప్రభుత్వ నిబంధనల మేరకు చట్టపరంగా న్యాయం చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిపై భూమి యజ మానులు స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూములు ఇస్తామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒప్పుకున్నారు.అనంతరం వ్యవసాయ భూమి కేటగిరీకి చెందిన 2.21 ఎకరముల భూములకు గాను1 ఎకరాకు రూ. 38 లక్షలుగా సమావేశంలో పరిహారాన్ని నిర్ణయించి తీర్మానించారు.అలాగే తాడిపత్రి పుట్లూరు, ఎల్లనూరు మండలాల్లోని 15 గ్రామాలలో అదానీ రెన్యూవబుల్ ఎనర్జీ ద్వారా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్మిషన్ల టవర్ల నిర్మాణం కొరకు సంబంధించి ఆయా గ్రామాల రైతులతో కూడా పరిహారం చెల్లింపు విషయమై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా త్వరలో ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి నివేదికలతో మరొకసారి సమావేశం ఏర్పాటు చేస్తామని రైతులకు కలెక్టర్ తెలిపారు.ఈ సమా వేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, అనంతపురం డివిజనల్ అధికారి కేశవ నాయుడు, తాడిపత్రి తాసిల్దార్ సోమ శేఖర్, భూ సేకరణ విభాగం తాసిల్దారు రియాజ్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**- ముఖ్యఅతిథిలుగా పూలరమణ కూటమి నాయకులు**





**పామిడి– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గుం తకల నియోజకవర్గం పామిడి పట్టణంలో జన సైనికుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి పూల రమణ బి శ్రీనివాసులు రెడ్డి గౌస్ పీరా బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమితో చేయి కలిపి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక అడుగు వెనుక వేసి అందర్నీ కలుపుకుపోయిన వ్యక్తి ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ ఇలాంటి నాయకుడు జన్మదిన వేడుకల్లో మేము ముఖ్య అతిథులుగా పాల్గొనడం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణము కూటమి నాయకులందరూ మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపు కుంటుంటే కొంతమంది గిట్టని వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఆరోపణలు పక్కనపెట్టి అభివృద్ధిలో కలిసి నడుస్తున్నటువంటి కూటమి ప్రభుత్వానికి ఆ రోజుల్లో పవన్ కళ్యాణ్ కి ఎంత కష్టపడ్డారు ఈరోజు అంత ఆదరణ వచ్చిందంటే పవన్ కళ్యాణ్ వారి అభిమానులు చేసే సేవా కార్యక్రమాలను చూసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పవన్ కళ్యాణ్ గురించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఏది ఏమైనా పామిడి పట్టణంలో జనసైనికులు జన్మదినం సందర్భంగా పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమం లో గుత్తి మార్కెట్ వైస్ చైర్మన్ కొట్టమాలిక్, సింగల్ విండొ, డైరెక్టర్ బాషా జనసేన పార్టీ నాయకులు జీవన్ కుమార్,బాలాజీ,పవన్ శెట్టి,గోపీనాథ్, నాగయ్య, వక్కల ఉమా విజయ్ జ్యోతి గుత్తి జనసేన అధ్యక్షులు వెంకటేష్, వక్కల అనిత విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు షేక్ష,కరూర్ జగదీష్ ,లాలు స్వామి, జమీర్, కాజా,లాయర్ సతీష్ ,వడ్డే రాము, ఆటో సిద్ద,సూర్య, వడ్డే రామాం జనే యులు, రవికుమార్,మాజీ కౌన్సిలర్ భాష, కొండాపురం రఫీ ,అగదాల రామాంజనేయులు,పసుపులేటి సురేష్ ,శ్రీరాములు, కుమార్,లక్ష్మీదేవి,పవన్ కుమార్, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా వైయస్సార్

- సంక్షేమ పథకాల అమలులో చెరగని ముద్ర వేసిన రాజశేఖర్ రెడ్డి... గౌని ఉపేందర్ రెడ్డి
- రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి జరుపుకున్న... వైసిపి నాయకులు ఉపేందర్ రెడ్డి
- రాయదుర్గానికి శాశ్వత నీరు అందించిన ఘనత.. వైయస్సాం: గౌని ఉపేందర్ రెడ్డి



**రాయదుర్గం – సూర్య వాస్తవం, అక్టోబర్ 2:** తెలుగు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా జ్ఞాపకం ఉండే మహా నాయకుడు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాయదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్రరైతు విభాగ అధ్యక్షులు గౌని ఉపేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైయస్సార్ సీనియర్ నాయకులు గౌని ఉపేందర్ రెడ్డి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌని ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. పేదల పెన్నిధి బడుగు,బలహీన,వర్గాల, ఆశాజ్యోతి ,అపర భగీరథుడు, రైతు బాంధవుడు, రాష్ట్ర ప్రజల కోసం ఆరోగ్య పథకాన్ని, విద్య విధాత,ఓటమి ఎరుగని వ్యక్తి రాజశేఖర్ రెడ్డి ని స్మరిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు కొనసాగాలని గౌని ఉపేందర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుపేదలు సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతుంటే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలుపరిచారన్నారు. మొదటిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత పెన్షన్లు, మహిళలకు పావలా వడ్డీ, 108 సంచార వైద్యశాలలు, రైతునులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేర్చి ప్రజల మన్నులను పొందిన, ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాయదుర్గం పట్టణానికి 52 కోట్ల తో.. శాశ్వత నీరు అందించారన్నారు. దివంగతి ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడవడం, ప్రజల అభివృద్ధి ధ్యేయంగా, పనిచేసి, తండ్రి బాటలో తనయుడు నడిచారని అన్నారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు మొదటిసారి అమలుపరిచి, మైనార్టీ నాయకులకు రాజకీయంగా ఎదగడానికి సహకరించిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని కొనియాడారు. ప్రతి వైసీపీ నాయకులు, కార్యకర్తలు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆదర్శంగా తీసుకొని, వైయస్సార్ అడుగుజాడల్లో నడవాలని కార్యకర్తలకు గౌని ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ శిల్ప, గౌని నాగరాజు రెడ్డి, కౌన్సిలర్లు, గౌని లావణ్య, శారదమ్మ, పోరాల్ల గోవిందరాజులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఆనంద్ రెడ్డి, శివ రెడ్డి, పుత్ర, బషీద్ తదితరులతో కలిసి దివంగతి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి వర్ధంతిని గౌని ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## ముఖ్యమంత్రి ఇచ్చిన

# హామీని నెరవేర్చిన జిల్లా కలెక్టర్

### - ముఖ్యమంత్రి చేతులమీదుగా అనారోగ్య పింఛన్ అందుకున్న సుమిత్రమ్మ భర్తకు ఈ-ఆటో ను అందజేసిన జిల్లా కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02:** ఈనెల 1న రాజంపేట మండలం బోయినపల్లి లో జరిగిన ముఖ్యమంత్రివర్యులు పర్యటనలో భాగంగా అనారోగ్య పింఛన్ అందుకున్న సుమిత్రమ్మ భర్తకు ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నెరవేర్చారు. సోమవారం ముఖ్యమంత్రివర్యులు జిల్లా పర్యటనలో భాగంగా రాజంపేట మండలం పెద్దకారంపల్లి గ్రామ పంచాయితీ ములక్కాయ పల్లిలో నివాసముంటున్న సుమిత్రమ్మ ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా అనారోగ్య పింఛన్ 15000 రూపాయలను అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజు తో మాట్లాడినప్పుడు తాను పాత ఆటోను నడుపుకుంటున్నానని తెలుపగా నూతన ఆటోను ఆయనకు అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని ఆదేశించారు.

ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ 3.45 లక్షలతో కొత్త ఈ-ఆటోను కొనుగోలు చేసి సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఈ-ఆటోను జిల్లా కలెక్టర్ ద్వారా అందుకున్న సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు డిఆర్ఓ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



**లక్కిరెడ్డిపలి-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02 :** వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో వెలిసిన గణనాథుడికి స్థానిక వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు సుదర్శన్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి పూల మాలతో సత్కరించారు. విఘ్నాలు తొలగించే వినాయ కుడికి కుల మతాలకతీతంగా పూజలు నిర్వహించడం, వేడుకల్లో పాల్గొనడం సంతోషదా యకమన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు సమం౯సింహారెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచులు వెంకట నారాయణరెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య , చేంఁద్రాయుడు, ఉపసర్పంచ్ లు సంజీవరెడ్డి, రాజబాబు, చిన్నప్పా, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సుబ్బరాజు,సర్పంచ్ దుర్గయ్య,మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్,, సాహెబ్, ఇషాద్, తన్వీ రహమద్ , ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, వైఎస్ఆర్సిపి నాయకులు దప్పేపల్లి రవిరెడ్డి, సహదేవరెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి, బి ఎర్రగుడి మల్ రెడ్డి, సెల్వరాజ్, నారద, దిలీప్ రాజు, రాఘవ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి





**పామిడి- సూర్యవాస్తవం, సెప్టెంబర్ 2:** గుంతకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామరెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమ ప్రదాత.అభివృద్ధి విధాత. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పామిడి లో వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ,వైస్సార్సీపీ ఆర్గనైజేషనల్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి పాళ్యం నారాయణ రెడ్డి, టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్, వైఎస్ఆర్సీపీ నాయకులు , పట్టణ, మండల కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జీలు,మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు ,కోఆప్షన్ సభ్యులు,అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్02:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ప్రేమాలయం ఆశ్రమంలో వృద్ధులకి అన్నదాన కార్యక్రమం కేక్ కట్ చేసి అక్కడ విచ్చేసిన కార్యకర్తలకు అభిమానులకు ఆశ్రమంలోని వృద్ధులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ అదేవిధంగా స్టేట్ అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డెయ్య, టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ స్టేట్ జనరల్ సెకరేటరీ మల్లూరు సునీత,జనసేన రాజంపేట పార్లమెంట్ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్,తెలుగు యువత మండల అధ్యక్షులు పక్కిరయ్య, రాయచోటి జనసేన వీర మహిళ పద్మావతి,సుండుపల్లి జనసేన వీరమహిళ రెడ్డి రాణి విశ్వం ,జనసేన యువనాయకులు సురేష్, రౌతు శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్‌కు ఘన నివాళులర్పించిన వైసీపీ నాయకులు





**గుత్తి- సూర్య వాస్తవం ,సెప్టెంబర్ 02:** గుత్తి పట్టణం నందు గాంధీ కూడాలి వద్ద ఉన్న స్వర్గీయ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ ప ట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మం డల అధ్యక్షులు, గంగరాజు, ఉపాధ్యక్షుడు నేమతాబాద్ రఘు నాథరెడ్డి ఆధ్వర్యంలో మంగళవా రం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసీపీ నాయకులు డా క్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించా రు.అనంతరం ఆయన చేసిన సే వలను కొనియాడుతూ రెండు ని మిషాలు మౌనంపాటించారు.వైయస్సార్ అమర్‌రహే అంటూ వైసీపీ నాయకులు నినాదాలు చే శారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ పేదల పాలిటి పెన్నిధి రైతు బాంధవుడు జలయజ్ఞ ప్రదా త దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వ ర్ధంతి సందర్భంగా గుత్తి పట్టణ ము నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినద ని,ఆయన ఆశయాలు కొనసాగా లని ఆయన చూపించిన దారిలో వెళ్లాలని నాయకులు కొనియాడ మైనది.ఈ కార్యక్రమంలో మాజీ మండల పట్టణ కన్వీనర్లు గోవర్ధ న్ రెడ్డి,హుస్సేన్ పీరా,ఎక్స్ జెడ్పి టిసి ప్రవీణ్ కుమార్ యాదవ్,జి ల్లా నాయకులు కోన మురళీధర్ రెడ్డి,రమేష్ రెడ్డి,స్టేట్ పంచాయతీ రాజ్ వింగ్ జాయింట్ సెక్రెటరీ సీవీ రంగారెడ్డి,మున్సిపల్ మైనా ర్టీ అధ్యక్షుడు కటిక అన్వర్,డిష్ అన్వర్, పోలీస్ అబ్దుల్,మున్సి పల్ వింగ్ అధ్యక్షుడుషఫీ,కౌన్సి లర్లు వరదరాజులు,రమణ, నరే ష్,పట్టణ మహిళా అధ్యక్షురాలు హేమలతారెడ్డి,మహిళా నాయ కురాలు డాక్టర్ శాంతి ప్రియ,జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రె టరీ శ్రీదేవి,నాయకులు విశ్వనాథ రెడ్డి,హరినాథ్ రెడ్డి,వెల్డింగ్ రోప్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## సంచార జాతుల అభివృద్ధికి బీజేపీ కృషి

### - సంచార జాతుల జిల్లా కన్వీనర్ దొమ్మర శ్రీనివాసులు



**చెన్నూరు-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:**సంచార జాతుల అభివృద్ధి కొరకు బీజేపీ ఎంతో కృషి చేస్తుందని అందుకు సంచార జాతుల జిల్లా కన్వీనర్ దొమ్మర శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఆగస్టు 30వ తేదీన విజయవాడలో నిర్వహించిన సంచార జాతుల విముక్తి దినోత్సవం విజయవంతమైందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గతంలో సంచార జాతులకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేదని కులం, మతం, ప్రాంతం భాష పేరుతో దేశంలో చీలికలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అదే సమయంలో అప్పటి దేశ ప్రధాని వాజ్ పేయి దేశవ్యాప్తంగా సంచార జాతులపై అధ్యయనం చేసి విద్య ఉద్యోగాలలో అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి మోదీ సంచార జాతులను అనేక రకాలుగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలోనే సంచార జాతుల అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ కులాలకు సమానంగా కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, అలాగే విద్యా, ఉద్యోగ రాజకీయలలో 10% శాతం సంచార జాతులకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇప్పుడు ఇస్తున్న 100 యూనిట్లకు బదులు రెండు వందల యూనిట్లను సంచార జాతులకు ఇవ్వాలనిఎంపీ ఆర్ కృష్ణయ్య, కె లక్ష్మణ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంగుటూరి పెద్ద సంజీవ రాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రమాదంపై తక్షణ స్పందన

### - తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి సత్యకుమార్





**ధర్మవరం - సూర్య వాస్తవం,సెప్టెంబర్ 02 :** ధర్మవరం రూరల్ మండలం గొల్లపల్లి గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మవరం బాయ్స్ స్టోన్ పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు ధర్మవరం ఏరియా హాస్పి టల్‌కు తరలించబడ్డారు. ఈ సంఘటనపై సమాచారం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తక్షణమే హాస్పిటల్‌కు వెళ్లి గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల పరిస్థితిని సమగ్రంగా తెలుసుకుని, వైద్య సిబ్బందితో చర్చించారు. అనంతరం ఆయన ఈ విషయం గురించి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ఫోన్ ద్వారా తెలియజేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ఘటనపై వెంటనే స్పందించి, గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి వారిని పరామ ర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, విద్యార్థులకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలనే ఆదేశాలను ధర్మవరం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌కి ఇచ్చారు. మంత్రి అవసరమైతే ప్రత్యేక వైద్య నిపుణులను కూడా నియమించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం మా మొదటి ప్రాధాన్యం. ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా వారికి అత్యుత్తమ వైద్యం అందించాలి అని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా, హరీష్ బాబు హాస్పిటల్‌లో గాయపడిన విద్యార్థుల కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి కార్యాక్రమాల్లో పవన్ కళ్యాణ్ కృషి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం ,సెప్టెంబర్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రికొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలం మూడు రోడ్ల కూడలిలో మండల జనసేన ఇన్చార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి కార్యకర్తలు, నాయకులతో ఆనంద ఉత్సాహాల మధ్య, భారీగా బాణాసంచా పేలుస్తూ స్వీట్లు తినిపించుకుంటూ భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది. మండల ఇన్చార్జి నిమ్మనపల్లి పవన్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడంలో గాని, ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో గాని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన వంతు కృషి చేస్తున్నాడని తెలియజేశారు .ప్రభుత్వ సొమ్ము నే కాకుండా తన సొంత డబ్బును సైతం లెక్కచే యకుండా పేద ప్రజలకు పంచుతున్నాడని ఆయన నెల జీతం కూడా పిఠాపురంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇస్తున్నాడుఎక్కడో మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం రోడ్లు వేయిస్తున్నాడు, ఆయనకిచ్చిన మంత్రి శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫీనాయక్, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ పెద్ద రెడ్డయ్య యాదవ్ తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, జనసేన నాయకులు పప్పి రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జనసేన రాజంపేట పార్లమెంట్ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ టిడిపి రాజంపేట పార్లమెంటు బిసి సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్లూరు సునీత, జనసేన కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గంధం మహోత్సవం



**సిద్దవటం - సూర్యవాస్తవం ,సెప్టెంబర్ 2 :**మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట ఫత్తుమియ్య మస్జీద్‌లో మంగళవారం రాత్రి ఫకీరుల మేళతాళాలతో గంధ మహో త్సవాన్ని ముత్తవలి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మొహమ్మద్ ప్రవక్త (స)జన్మదినాన్ని (మీలాద్ ఉన్ నబి),హజరత్ దుర్వేష్ షాఖ్వాద్రి (రఏ)ఉర్సు మహోత్సవం బుధవారం నిర్వహిస్తున్నామన్నారు. అసర్ నమాజ్ తర్వాత ఆసారే షరీఫ్‌లో మహమ్మద్ ప్రవక్త మొహరే ముబారక్‌తో పాటు ఆయన వినియోగించిన వస్తువులు, దైవాంశ సంభూతులైన మహబూబ్ సుబహాని వారి మొహరే ముబారక్, ఆయన జీవితానికి సంబంధించిన వస్తువులు ప్రదర్శించడం జరుగుతుంది.

## వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు




**గాండ్లపెంట-సూర్య వాస్తవం,సెప్టెంబర్ 2:** పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాట్లాడుతూ వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక నాలుగు రోడ్లు కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి నివాళులు అర్పించారు.జోహార్ వైయస్ఆర్ , వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్ అలీ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు.నీటి ప్రాజెక్టుల పరంగా వైఎస్ఆర్ చేసిన కృషి అమోఘమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, వైస్ కన్వీనర్లు శంకర్ నాయుడు, ఆసిఫ్, రవీంద్రారెడ్డి, మైనుద్దీన్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఎస్పీ హైదరవల్లి, మాజీ సర్పంచులు గంగాధర, కృష్ణారెడ్డి, శ్రీరాములు, ఎస్సీ సెల్ నరసింహులు, కొండయ్య,శివ, గంగులప్పా, రాఘవేంద్ర రెడ్డి వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 4న ఉద్యమ్ రిజిస్ట్రేషన్, పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన సదస్సు

**గాండ్లపెంట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:**మండలంలోని ఉన్న మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ వారి ఆధ్వర్యంలో రాంప్ ప్రోగ్రామ్ లో భాగంగా ఔత్సాహిక వ్యాపార, పారిశ్రామికవేత్తలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ మరియు పరిశ్రమల స్థాపన, నిర్వహణ పై అవగాహన సదస్సు 04.09.2025న గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ జె. నాగరాజ్ తెలియజేసారు. ఔత్సాహిక వ్యాపార, పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఉరి వేసుకుని కార్పెంటర్ ఆత్మహత్య



**మదనపల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** అనారోగ్యంతో బాధపడుతున్న ఓ కార్పెంటర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో వెలుగు చూసింది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, కోటవీధికి చెందిన నాగేంద్ర శ్రీలత దంపతుల కుమారుడు నాగరాజు (41) కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం చేసేవాడు. 17 ఏళ్ల క్రితం భార్య వనిత వదిలేయడంతో ఒంటరిగా జీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఏడాది క్రితం అనారోగ్యానికి బారిన పడ్డాడు. దానికితోడు షుగర్ ఉండడంతో కాలు తీసేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చికిత్సలు చేయించుకోలేక, ఒంటరితనాన్ని భరించలేక, జీవితంపై విరక్తి చెంది వడ్డిపల్లి సమీపంలోని ఎలకకుంటపల్లి వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు తల్లి శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులు పంటను నమోదు చేయించుకోండి: ఏడిఏ అల్తాఫ్ ఆలీఖాన్



**రాప్తాడు-సూర్య వాస్తవం,సెప్టెంబర్ 2:** ఖరీఫ్ సీజన్ లో పంటలు పెట్టిన రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని అనంతపురం ఏడిఏ అల్తాఫ్ ఆలీఖాన్ పేర్కొన్నారు. మంగళవారం రాప్తాడు మండల పరిధిలోని పరసన్నాయపల్లి రాప్తాడు రైతు సేవ కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో పంట పెరుగుదలకు దిగుబడికి నాణ్యతకు చీడ పీడ నివారణకు అధికంగా క్రిమిసంహారక మందులు ఉపయోగించడం వలన సారవంతం నేలలు చౌడు భూములుగా మారుతున్నాయి.అదే విధంగా మన ఆరోగ్యంతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది అని తెలియజేశారు. అందువలన క్రిమిసంహారక మందులు వాడడం తగ్గించాలి అని తెలిపారు. సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలని రైతులకు సూచించారు.అందుకు అవసరమైన సలహాలు సూచనలు అందించేందుకు రైతు సేవ కేంద్రాల్లో అధికారులు అందుబాటులో ఉన్నారు.ప్రతి రైతు తమ పొలంలో మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం మండల వ్యవసాయశాఖ అధికారులతో కలిసి అయ్యవారిపల్లి రైతు భాస్కర్ గంగలకుంట రైతు మల్లికార్జున రాప్తాడు రైతు తిమ్మప్ప పొలాల్లో వేసిన వేరుశనగ కంది పంట నమోదును పరిశీలించారు. జాయింట్ ఎల్పీఎంలు మరియు భూ సమస్యలు ఉన్న పంట పొలాలను ఈ పంట నమోదు చేసుకునేటప్పుడు వీఆర్వో ను సంప్రదించి వివరాలు తెలుసుకొని పంట నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.కృష్ణ చైతన్య రైతు సేవ కేంద్రం సిబ్బంది గిరిధర్ భారతి సోనియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**కుప్పం- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను కుప్పం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేస్తూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఆవులు గోపి కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునుస్వామి కుప్పం మున్సిపల్ అధ్యక్షులు నిజాముద్దీన్ శాంతిపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి నంజప్ప గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణప్ప రామకుప్పం అధ్యక్షులు సుబ్రమణ్యం వడ్డేపల్లి పళని కొత్తపేట సుందర మూర్తి కర్లగట్ట మునిరామయ్య, తదితరులుపాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కార్యాలయంను ప్రారంభించిన

# హ్యూమన్ రైట్స్ నేషనల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్




**గుత్తి -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02:** గుత్తి పట్టణం లోని అనంత పురం రోడ్డు నందు ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటె క్షన్ కమీషన్ గుత్తి పట్టణ కా ర్యాలయంను దానితో పాటు రెడ్ ప్లస్ సంస్థ 10వ వార్షికో త్సవం సందర్భంగా మంగళ వారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా నే షనల్ ఛైర్మన్ డాక్టర్ హెచ్ ఎం డి ముజాహిద్,గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాహాజరయ్యారు.ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రా రంభించారు.ఈ రక్తదాన శిబిరంలో 30 మందికి పైగా రక్తం ఇచ్చారు.ప్రతి ఒక్క రక్తదాత కు సర్టిఫికెట్ అందజేసి అభి నందనలు తెలిపారు. అనం తరం హ్యూమన్ రైట్స్ కా ర్యాలయంని రిబ్బన్ కట్ చే సి కార్యాలయాన్ని ప్రారం భించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారతదేశం లో ప్రతి ఒక మానవుడికి స్వేచ్ఛగా బతికే హక్కు ఉంది ప్రజలు ముందుగా హ్యూమన్ రైట్స్ పైన అవగాహనాలు తెలుసుకోవాలని వారు పిలుపునిచ్చారు.పట్టణ అధ్యక్షు డు సయ్యద్ షేక్షావలి మాట్లాడుతూ ఈ కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గుత్తి పట్టణ మరియు మండలలో ఏ సమస్యనైనా మా దృష్టికి తీసు కుని వస్తే ఆ సమస్యను కచ్చితంగా పరిష్కరించే విధం గా మా వంతు సహాయసహకారాలు అందిస్తామని సభా ముఖంగా తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు పిపి దీపక్ దయానంద్, హ్యూమన్ రైట్స్ రాయలసీమ జోన్ ప్రెసిడెంట్ ఫయాజ్,మున్సిపాలిటీ మేనేజర్ రాంబాబు, హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షు డు ఇసకల గోపాల్,ప్రధాన కార్యదర్శి షేక్ మాఫిర్, సం యుక్త కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్, హర్షద్, కోశాధికారి చిరంజీవి, మండల అధ్యక్షుడు విద్య ధర, మండల ప్రధాన కార్యదర్శి కె ఎస్ మున్నా, కోశాధికారి హనుమంత్ రెడ్డి సంయుక్త కార్యదర్శి శంకర్, సమీర్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానేత వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**- గజ పూల మాలలతో ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం నాయుడుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్,108 వంటి ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టిన వైయస్సార్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని సంజీవయ్య అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి కీర్తి గడించారని కొనియాడారు.ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రజల పక్షాన వైసిపి పోరాటం కొనసాగిస్తుందని కిలివేటి సంజీవయ్య తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట ఎంపీపీ కురుకుండ ధనలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి,నియోజకవర్గ వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, నియోజ కవర్గ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి,దువ్వూరు లక్ష్మీ నారాయణ రెడ్డి,పాలేటి నాగార్జున,కావేరి పాకం అశోక్ కుమార్, చదలవాడ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, గందవల్లి సిద్దయ్య, షేక్ రహంతుల్లా, ఎర్నాటి రాహుల్, ముత్యాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టిప్పర్, బైక్ ఢీ - యువకుడు మృతి

**- మోదుగులపాలెం గ్రామంలో విషాదం**
**- టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో దువ్వూరు చెర్రీ అక్కడికక్కడే దుర్మరణం**
**-ఒక్కగానొక్క కుమారుడి అకాల మరణంతో కుటుంబంలో కన్నీటి సముద్రం**




**పెళ్లకూరు- సూర్యా వాస్తవం, సెప్టెంబర్ 2:** పెళ్లకూరు మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని కూలదోసింది. మంగళవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో నాయుడుపేట నుండి తన స్వగ్రామం మోదుగుల పాలెం వెళ్తున్న దువ్వూరు చెర్రీ (19) దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న చెర్రీ మోటార్ సైకిల్ ( AP 40 HG 7725)పై వెళ్తుండగా పెన్నెపల్లి వద్ద ఆరుబిందో అపార్ట్మెంట్ సమీపంలో వెనుక నుండి వేగంగా వచ్చిన టిప్పర్ లారీ (TS 08 UH 3616) బలంగా ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడి చెర్రీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ పరారయ్యాడు. ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. చెర్రీ మృతవార్త విన్న గ్రామం మొత్తమే కన్నీరు మున్నీరైంది.స్థానికులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకొని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, పరారైన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ యువకుడి అకాల మరణం పెళ్లకూరు మండలంలో తీవ్ర కలకలం రేపింది. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పెళ్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

**- ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి**

**తనకల్లు-సూర్య వాస్తవం,సెప్టెంబర్ 2 :** బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కన్వీనర్ మబ్బు అశోక రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి నివాళులు అర్పించారు.జోహార్ వైయస్ఆర్ , వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఎస్ నిజం మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు.నీటి ప్రాజెక్టుల పరంగా వైఎస్ఆర్ చేసిన కృషి అమోఘమని అన్నారు. బచ్చవచ్చుల రెడ్డి మాట్లాడుతూ...అర్హులందరికీ పక్కా గృహాలను అందించి పూరి గుడిసె లేకుండా చేసిన ఘనత మహానేత వైయస్సార్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బైక్ భాస్కర్ రెడ్డి, గణేష్ రెడ్డి,దిగినేపల్లి భయ్యా రెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, మధుకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బిఎస్ఏ కలాం, ఐస్ ఫ్యాక్టరీ తబ్రేజ్, చాంద్ బాషా, అలీ, బిఎస్ఏ తబరేజ్, నరేంద్ర, సూరి, సంజీవరెడ్డి, సమరసింహారెడ్డి, కదుపులోనిపల్లి శంకర్ రెడ్డి, విజయమ్మ, వినోద్, డీలర్ నరసింహులు,సర్పంచ్ రామకృష్ణ గంగాధర, కృష్ణారెడ్డి, వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

# కొణిదెల పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన వేడుకలు



**గాండ్లపెంట-సూర్య వాస్తవం , సెప్టెంబర్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్య మంత్రికొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండలం మూడు నాలుగు రోడ్లకూడలి నందు జనసేన పార్టీ మండల కన్వీనర్ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో కూటమి కార్యకర్తలు, నాయకుల తో ఆనంద ఉత్సాహాల మధ్య, భారీగా బాణాసంచా పేలుస్తూ స్వీట్లు తినిపించుకుంటూ భారీ ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ కేక్ కటింగ్ కట్ చేశారు. జనసేన పార్టీ కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ గురువారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడంలో గాని, ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో గాని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన వంతు కృషి చేస్తున్నాడని తెలియజేశారు .ప్రభుత్వ సొమ్ము నే కాకుండా తన సొంత డబ్బును సైతం లెక్కచేయకుండా పేద ప్రజలకు పంచుతున్నాడు అని ఆయన కొనియాడారు. అదేవిధంగా మండల కన్వీనర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ఆయన నెల జీతం కూడా పిఠాపురంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇస్తున్నాడు ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం రోడ్లు వేయిస్తున్నాడు, ఆయనకిచ్చిన మంత్రి శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అనంతపురం జాయింట్ సెక్రెటరీ అనురాధ, బ్లూ మూన్ స్కూల్ అధినేత శివ శంకర్, కురుమామిడిసర్పంచ్ సుధాకర, జనసేన పార్టీ నాయకుడు గుట్ట కింద పల్లి రవి, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు అక్రమ భాష, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నరసింహులు, చిన్నపరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు ఆంజనేయులు, కూటమి ప్రభుత్వం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**గుత్తి పట్టణంలో :** జనసేన పార్టీ ఆ ధ్వర్యంలో పలు సేవాకార్యక్ర మా లు నిర్వహించారు 1.ఆంజనేయ స్వామి దేవాలయం నందు ప్రత్యే క పూజ కార్యక్రమం నిర్వహించి పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆ యురారోగ్యాలతో సుఖ సంతోషా లతో జీవించాలని జీవితంలో మరింత ఉన్నతమైన స్థాయికి ఎద గాలని మనసారా భగవంతుని ప్రార్థించారు జనసేన పార్టీ నాయ కులు 2.జనసేన పార్టీ జెండా ఆవి ష్కరణ చేశారు రాయల సర్కిల్ నందు 3.జనసేన పార్టీ ఆదేశాల మేరకు స్థానిక గవర్నమెంట్ హా స్పిటల్ నందు డాక్టర్ ఎల్లప్ప మరి వాళ్ళ మిత్రబృందంతో కలిసి రో గులను పరమాశించి పాలు బెడ్లు పండ్లు పంపిణీ చేశారు 4.అనాధ శరణాలయం నందు కొత్తూరులో అన్నదాన కా ర్యక్రమం నిర్వహిం చి జీవితంలో పవన్ కళ్యాణ్ పేరు మీద మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఆ దేవుడిని మనస్ఫూ ర్తిగా వేడుకోవడం జరిగినది.ము ఖ్య అతిథిగా వాసగిరి మణికంఠ మరియు కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ మండల అధ్యక్షు లు చిన్న వెంకటేశు లు పట్టణ అ ధ్యక్షులు పాటిలు సురేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ గడ్డ బ్ర హ్మయ్య మండల ప్రధాన కార్యద ర్శి మిద్దె ఓబులేసు చిరంజీవయు వత అశ్వ నాగప్ప మహిళా నా యకురాలు హేమలత అఖండో భాష రంగా వంశీ రాము రాయల్ ఆముదాల రమేష్ బాలు హరి జై హేమంత్ రామకృష్ణ మరియు త దితరులు పాల్గొన్నారు



**నాయుడుపేటలో :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం నాయుడుపేట పట్టణంలోని జువ్వలపాలెంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏం సి చైర్మన్,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,గిండి సతీష్,బాలు శెట్టి శేఖర్, సుమతీరావు,కళ్యాణ్,మున్నా, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు,టిడిపి నాయకులు బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.





**తనకల్లులో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా తనకల్లు మండలం ప్రభుత్వ ఆసుపత్రి లో పాలు బెడ్లు పండ్లు గర్భిణీ స్త్రీలకు, పేషెంట్లకు ముసలి అవ్వ తాతలకు, చిన్నపిల్లలకు, ఫ్రూట్స్ అందజేయడం జరిగినది, అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు . జనసేన పార్టీ మండల కన్వీనర్ కె.వి.రమణ, మార్కెట్ యాడ్ డైరెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో కూటమి కార్యకర్తలు, నాయకుల తో ఆనంద ఉత్సాహాల మధ్య, భారీగా బాణాసంచా పేలుస్తూ స్వీట్లు తినిపించుకుంటూ భారీ ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ కేక్ కటింగ్ కట్ చేశారు. జనసేన పార్టీ మంగళవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడంలో గాని, ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో గాని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన వంతు కృషి చేస్తున్నాడని తెలియజేశారు .ప్రభుత్వ సొమ్ము నే కాకుండా తన సొంత డబ్బును సైతం లెక్కచేయకుండా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం పంచుతున్నాడు అని ఆయన కొనియాడారు. అదేవిధంగా మండల కన్వీనర మాట్లాడుతూ ఆయన నెల జీతం కూడా పిఠాపురంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇస్తున్నాడు ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం రోడ్లు వేయిస్తున్నాడు, ఆయనకిచ్చిన మంత్రి శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాడు అని ఘ%తీ%కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అనంతపురం జాయింట్ సెక్రెటరీ అనురాధ, బ్లూ మూన్ స్కూల్ అధినేత శివ శంకర్, కురుమామిడిసర్పంచ్ సుధాకర, జనసేన పార్టీ నాయకుడు గుట్ట కింద పల్లి రవి, తెల కూటమి ప్రభుత్వం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పత్తికొండ నియోజకవర్గం లో :** జనసేన పార్టీ ఇన్చార్జ సి జి రాజశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం లో కేకే కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ ,పళ్ళు పంపిణీ చేశారు. అంతేకాకుండా వృద్ధశ్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇస్మాయిల్, వీరేష్, సుద ,రవి,మక్బూల్, క్రాంతికుమార్, కాజా, జయరముడు, రమేష్,సలీం,పరమేష్ కూటమి నాయకులు గోవర్దన్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారితకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు





## - ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**నాయుడుపేట -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** ఆర్థిక,సామాజిక,రాజకీయ అసమానతలు తొలగించి మహిళా సాధికారిత సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మహిళా అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశారని తెలియజేశారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.రైతులు, మహిళలు,యువత, పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ పరిశీలకులు జెడ్ శివప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కట్టా వెంకటరమణారెడ్డి,అశోక్ రెడ్డి, సంచి కృష్ణయ్య,విజయ్ కుమార్ నాయుడు,ధారా అంకయ్య,శ్రీరాం ప్రసాద్,గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్,చెందేటి సుజాత,తుపాకుల కన్నెమ్మ,కాపులూరు చక్రపాణి, పలుకూరు ముత్యాలయ్య, పరసా రాజా,బల్లి ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలలో

# ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి



**నాయుడుపేట-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నాయుడుపేట మండలంలోని అరవ పెరిమిడి గ్రామంలో నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కురుకొండ ధనలక్ష్మి స్థానిక వైసిపి నాయకులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల పక్షపాతి,రైతు బాంధవుడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందించిన అభివృద్ధి ప్రదాత వైయస్సార్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరి,కె మురళి, భాస్కర్ రెడ్డి,అమరావతి,ఆర్ మురళి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా రహిత జిల్లాగా

# అన్నమయ్య జిల్లా ఏకగ్రీవంగా ఆమోదం

## - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**అన్నమయ్య బ్యూరో –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 2:** నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను సంపూర్ణ అవగాహన కల్పించి అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో కలిసి అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సూపర్డెంట్ జి. మధుసూదన్, ఏఈఎస్ జోగేంద్ర, ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఎ పిడి సత్యనారాయణ, ఎల్డీఎం ఆంజనేయులు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ దాసరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా స్థాయి కమిటీతో పాటు 71 గ్రామ స్థాయి కమిటీలు, 19 మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను, తయారీ, రవాణా, అమ్మకం చేయుట వలన కలిగే చట్ట పరమైన శిక్షలు, వాటి పర్యవసానాల గురించి సంపూర్ణ అవగాహన కల్పించి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. జిల్లా యందు నాటు సారాయి తీవ్రతను బట్టి ఎ కేటగిరి క్రింద 6 గ్రామాలు, బి కేటగిరీ కింద 32 గ్రామాలు, సి కేటగిరీ కింద 33 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధులను, గ్రామ పెద్దలను, ప్రభుత్వ అధికారులను, మరియు ప్రజలు పెద్ద యెత్తున పాల్గొనేటట్లు చేసి, ఆయా గ్రామ ప్రజలకు నాటు సారాయి సేవించడం వలన కలుగు దుష్ఫలితాలను, తయారీ, రవాణా, అమ్మకం చేయుట వలన కలిగే చట్ట పరమైన శిక్షలు, వాటి పర్యవసానాల గురించి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. అలాగే కరపత్రాలు, గోడ పత్రాలు, కళాజాత బృందాల ద్వారా , హోర్డింగ్స్ ద్వారా నాటు సారా వలన కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. గుర్తించిన గ్రామాల్లో 650 మంది పాత ముద్దాయిలలో 494 మందిని సంబంధిత తహసీల్దార్ల వద్ద మంచి ప్రవర్తన కొరకు బైండోవర్ చేయడంతో పాటు సదరు గ్రామాల యందు రెవెన్యూ, పోలీసు, ఫారెస్ట్ , ఇతర అధికారులచే సిఎయస్వో అపరేషన్స్, దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే యస్హెచ్వో స్థాయిలో సిబ్బంది నిరంతరం దాడులు జరుపుతూ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాటు సారా తయారీకి ముడి పదార్థమైన బెల్లము వ్యాపారులతో సమావేశాలను జరిపి నాటు సారా తయారీకి బెల్లము సరఫరా చేస్తే కేసులలో ముద్దాయిలుగా చేయబడతారని తెలియచేసి. వారి నుండి బెల్లమునకు సంబందించిన అమ్మకపు వివరాలను తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా యందు 65 మంది బెల్లము వ్యాపారులను గుర్తించి 36 మందిని బైండోవర్ చేసామన్నారు. నాటు సారా తయారీకి బెల్లము సరఫరా చేసిన 07 మంది బెల్లము వ్యాపారులను 07 కేసుల యందు ముద్దాయిలుగా చేర్చి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నాటు సారా ప్రభావిత ప్రాంతాల నుండి 325 మందిని ప్రత్యామ్నాయ ఉపాది కొరకు గుర్తించ్డి ఇ ఆర్డిఎ ద్వారా 125 మందికి రుణ సదుపాయం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నాటు సారా ప్రభావిత గ్రామాలయందు అధికారుల సమిష్టి కృషి వల్ల నాటు సారాయిని పూర్తిగా నిర్మూలించడం జరిగిందన్నారు.






# ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

## - పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02:** పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 16వవర్ధంతి సందర్భంగా మంగళ వారం స్థానిక మూడు రోడ్ల కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి నివాళులు అర్పించి, జోహార్ వైయస్ఆర్, వైయస్సార్ అమర్ రహే అంటూనినాదాలు చేస్తూ వైయస్సార్ ను స్మరించుకున్నారూ. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. నీటి ప్రాజెక్టుల పరంగా వైఎస్ఆర్ చేసిన కృషి అమోఘమని అన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలను అందించి పూరి గుడిసె లేకుండా చేసిన ఘనత మహానేత వైయస్సార్కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి,సుబ్బరాయుడు, సర్పంచులు వెంకట నారాయణరెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్ధన్ రెడ్డి, రమణయ్య , చేంద్రాయుడు, ఉపసర్పంచ్ లు సంజీవరెడ్డి, రాజ బాబు, చిన్నప్పా, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీ నారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సుబ్బరాజు, సర్పంచ్ దుర్గయ్య,మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, బాబ్ జాన్ , సాహెబ్, ఇషాద్, తన్వి రహమద్ , ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, వైఎస్ఆర్సిపి నాయకులు దప్పేపల్లి రవిరెడ్డి,సెల్వరాజ్, సహదేవరెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి, బి ఎర్రగుడి మల్ రెడ్డి, నారద, దిలీప్ రాజు, రాఘవ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చిన్న వెంకటరమణ, వైయస్సార్సీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సిద్ధవటం– సూర్యవాస్తవం, సెప్టెంబర్ 2 :**
రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఒకరినొకరు కేక్ లను తినిపించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి వైద్యులతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించామన్నారు. ఆసుపత్రికి అదనపు గదుల నిర్మాణం కోసం జనసేన పార్టీ తరపున ఉచితంగా నిర్మాణ పనులు చేపడతామని వైద్య సిబ్బందికి హామీ ఇచ్చామన్నారు.

గత వైసీపీ ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసిన వారు జైలు పాలు అవుతున్నారని అధికారం ఉంది కదా అని రెచ్చిపోయి స్థాయిని మరిచి విమర్శలు చేశారని అలాంటి వ్యక్తుల పార్టీలు ప్రజా కోర్టులో డిపాజిట్ లేకుండా గల్లంతయ్యాయన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఉపసర్పంచ్ హిదాయతుల్లా, పోలిశెట్టి శ్రీనివాసులు, పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర, మల్లు వెంకటసుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, పసుపులేటి వెంకటకళ్యాణ్, మైనార్టీ నాయకుడు గౌస్ బాషా, దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్ కూటమి నేతలు వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )